విద్యార్థినులతో మాట్లాడుతున్న సీపీ ఎం శ్రీనివాస్

బాధిత మహిళలకు 'భరోసా'

- రామగుండం సీపీ శ్రీనివాస్
- బాధితులకు ఆర్థిక సాయం అందజేత

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 6: భరోసా సెంటర్ ద్వారా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో బాధిత మహిళలు, బాలికలకు వైద్యం, కౌన్సెలింగ్‌తో పాటు వారికి అన్ని రకాలు సేవలందిస్తూ మనోధైర్యం కల్పిస్తున్నారని సీపీ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సరాకాలం అవుతున్న సందర్భంగా గురువారం వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరుగుతున్నదని చెప్పారు. భరోసా కేంద్రాల్లో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందన్నారు. హింస, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, మహిళలు మరోసారి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ ముఖ్య లక్ష్యమన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలు, బాలికలకు సంబంధించిన కేసు పోలీస్‌స్టేషన్‌లో నమోదైనప్పటి నుంచి వారికి అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తుందన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని సీపీ అభినందించారు. ఇక్కడ పెద్దపల్లి డీసీపీ చేతన ఐపీఎస్, ఏసీపీ జీ కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేశ్, భరోసా సెంటర్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ

కోల్‌సిటీ, ఫిబ్రవరి 6: గోదావరిఖనిలోని పలువురు మహిళలకు భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు నసీమా ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ సోనియా చేతులమీదుగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. భరోసా సంస్థ నిర్వాహకులను ఎస్ఐ అభినందించారు. ఇక్కడ మమత, జాకీర్‌అలీ, మాజీ కార్పొరేటర్ ముస్తఫా, వెలుగు సంస్థ చైర్మన్ సురభి శ్రీధర్, గట్ల రమేశ్, బొల్లం మధుబాబు, జక్కని శ్రీలత నేత, కంది సుజాత, పీక అరుణ్, తదితరులు ఉన్నారు.

ఆక్రమణలు తొలగించండి

- మురుగు నీటి కాలువలోకి నేరుగా యంత్రాలు వెళ్లేలా చూడాలి
- అదనపు కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణ శ్రీ
- పలు డివిజన్లలో తనిఖీ

సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్, కమిషనర్(ఎఫ్ఏసీ) అరుణశ్రీ

కోల్‌సిటీ, ఫిబ్రవరి 6: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని మురుగు కాలువలపై నిర్మించిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల), కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె బల్దియాలోని 23వ డివిజన్ భీమునిపట్నం, 25వ డివిజన్ టీచర్స్ కాలనీలో పార్కు, శారదానగర్‌లో నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మురుగు కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించి.. మురుగునీరు సాఫీగా ప్రవహించేలా యుద్ధప్రాతిపదికన కాలువల్లో పూడిక తొలగించాలని ఆదేశించారు. టీచర్స్ కాలనీలోని పార్కులో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పార్కులో చెత్త వేసేవారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలన్నారు. శారదానగర్ నర్సరీలో మొక్కల వివరాలు తెలిపే బోర్డులను ప్రదర్శించాలన్నారు. అనంతరం గోదావరిఖని బస్టాండ్ వద్ద ఉన్న నైట్‌షెల్టర్ సందర్శించారు. షెల్టర్‌ను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు అన్ని ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు పని చేసేలా చూడాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, డీఈ జమీల్, ఏఈ తేజస్విని, మెప్మా టీఎంసీ మౌనిక ఉన్నారు.

ఒకరి బలవన్మరణం

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి6: మియ్యాపూర్ గ్రామానికి చెందిన సంతోష్(40) గురువారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు చేసుకున్నాడు. సంతోష్ ఆత్మహత్యకు గల వివరాలు తెలియాల్సి ఉన్నది. ఈ మేరకు కేసు దర్యాపు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్టు పోయింది

★అజ్మీర అమృతలాల్ S/o. కిషన్, H.No. 4-78, బుగ్గ రాజేశ్వర తండా, అక్కాపల్లి, మం॥ ఎల్లారెడ్డిపేట్, రాజన్న సిరిసిల్ల జిల్లా. నా పాస్‌పోర్టు అక్కపల్లి నుండి ఎల్లారెడ్డిపేటకు వస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర॥ 86399 69258.
NTK-0000

CHANGE OF NAME

★I, AYESHA MOHAMMADI (Old name) W/o. Syed Khalid Mohiuddin, D/o. Mohammad Jaleel Pasha, H.No. 6-2-716, Hussainipura, Karimnagar dist. my name was changed to SYEDA AYESHA MOHAMMADI (NEW NAME)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

తాగునీటి ఎద్దడి రానివ్వద్దు

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- తాగునీటి సరఫరాపై అధికారులతో సమీక్ష

పెద్దపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఫిబ్రవరి6: రాబోయే వేసవికాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా తాగు నీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు తదితర అంశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ముందుగానే అందించాలని ఆదేశించారు. ఇంట్రాలో లీకేజీ, మరమ్మతులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. నీటి పారుదలశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ, నీటి వనరుల ప్రాజెక్టులలో తాగునీరు సరఫరాకు వీలుగా వాటర్‌లెవల్స్ మెయింటైన్ చేయాలన్నారు. మిషన్ భగీరథ నిర్వహణకు సంబంధించి ఏవైనా పనులు చేపట్టాల్సి ఉంటే.. వెంటనే ప్రతిపాదించి ఈ నెల 12లోగా అందజేయాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జే అరుణశ్రీతో సుల్తానాబాద్ మున్సిపాలిటీపై సమీక్షిస్తూ పట్టణంలో పురోగతిలో ఉన్న మూడు ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి వాటర్ తీసుకునేలా పనులను పూర్తి చేసి ఈ నెలాఖరులోగా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, గ్రిడ్ ఈఈ పూర్ణచందర్, డీఈలు, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రెన్నోవేషన్‌కు చర్యలు చేపట్టాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 6: గోదావరిఖని జనరల్ దవాఖానలో ప్లోరింగ్ రెన్నోవేషన్ పనులు ప్రణాళికప్రకారం పూర్తిచేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. గురువారం ఆయన దవాఖానను తనిఖీ చేశారు. ప్రసూతి విభాగం, పెయింటింగ్ గదులు, రిసెప్షన్ కౌంటర్, హెల్ప్ డెస్క్, అవుట్ పేషంట్ విభాగాలను పరిశీలించారు. మొదటి అంతస్తు విభాగాలోని రోగులకు ప్లోరింగ్ రెన్నోవేషన్ పనులను ప్రణాళికప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. దవాఖానలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్ర చికిత్సలు, అవుట్ పేషంట్ వివరాలను తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో దవాఖాన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందుసింగ్, డాక్టర్ రాజు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత పెద్దపల్లిగా తీర్చిదిద్దుదాం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్

పెద్దపల్లి, ఫిబ్రవరి 6: పెద్దపల్లి పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుదామని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ వర్తక వ్యాపార సంఘాల నాయకులతో ఆయన సమావేశమై, మాట్లాడారు. క్యాన్సర్ రూపంలో ఎంతోమంది ప్రాణాలను బలిగొంటున్న సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ మహమ్మరిని పట్టణంలో పూర్తిగా నిషేధించామని వెల్లడించారు. ఇందుకు పెద్దపల్లి పట్టణ ప్రజలు, పట్టణ వర్తక వ్యాపార సంఘాల వారు సహకరించాలని కోరారు. నిత్యావసర సరుకులకు వచ్చే ప్రజలు వారి వెంట బట్ట సంచులు తీసుకురావాలన్నారు. నిషేదిత ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజల్ గ్లాసులు దుకాణదారులు విక్రయించవద్దని స్పష్టం చేశారు.

ట్రేడ్ లైసెన్స్ మేళా...

దుకాణ యజమానులు దుకాణల ట్రేడ్ లైసెన్స్ పొంది ఉండాలని, ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్నవారు, ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వారు 15రోజుల్లో తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ట్రేడ్ లైసెన్స్ మేళా కౌంటర్లు ఏర్పాటు చేశామని, ఏమైనా సందేహాలుంటే మున్సిపల్ హెల్ప్‌లైన్ నంబర్ (6303127484)కి కాల్ చేయాలన్నారు. ఇక్కడ జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్, వార్డు ఆఫీసర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దపల్లి అధ్యక్షుడు కమల్ కిశోర్, జనరల్ సెక్రటరీ సయ్యద్ మస్రత్, కోశాధికారి జయప్రకాష్, కిరాణం అసోసియేషన్ నాయకులు సతీశ్, దీపరామ్ పాల్గొన్నారు.

పలు దుకాణాల్లో తనిఖీలు

నిషేధిత ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని పలు దుకాణాల్లో తనిఖీ చేపట్టామని జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ తెలిపారు. ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు గుర్తించి సీజ్ చేశామని, తనిఖీలు చేస్తున్నారనే సమాచారంతో కొందరు వ్యాపారులు దుకాణాలు మూసివేసి వెళ్లారని తెలిపారు.

పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలి

జూలపల్లి, ఫిబ్రవరి 6: పిల్లలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని మండల అధికారులు పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ నెల 10 నుంచి అన్ని గ్రామాల్లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి చేస్తామని వెల్లడించారు. ఒక సంవత్సరం నుంచి 19 ఏండ్లలోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పకుండా మాత్రలు వేయించాలని సూచించారు. ఇక్కడ ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, సీహెచ్‌వో కలీమొద్దీన్, హెల్త్ సూపర్‌వైజర్ వసంత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఓదెల, ఫిబ్రవరి 6: మండల పరిషత్ కార్యాయలంలో గురువారం నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కొలనూర్ వైద్యాధికారి సంజనేశ్ మాట్లాడుతూ, నులిపురుగులు కలిగి ఉన్న పిల్లలు రక్తహీనత, పోషకాహారం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆం దోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు అతిసారం, మలంలో రక్తం వంటి సమస్యలతో బాధపడుతారని తెలిపారు. నులిపురుగులు నిర్మూలన కోసం అంగన్‌వాడీ, పాఠశాలల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. ఇక్కడ డీపీఎంవో దేవిసింగ్, హెచ్ఈవో సుధాకర్, డాక్టర్ సృజన, వైద్య సిబ్బంది ఉన్నారు.

ధర్మారం, ఫిబ్రవరి 6: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 10 న 19ఏండ్ల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుదీప్ పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి, టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈవో ప్రభాకర్, విజయ లలిత, నరసింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, కార్యదర్శులు ఉన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి6: పెగడపల్లిలో నూనేటి ఐలమ్మ జ్ఞాపకార్థం ఆమె కొడుకు, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు నూనేటి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాల వాలీబాల్ పోటీలను గురువారం మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతి ₹3,016, ద్వితీయ బహుమతి ₹1,506 ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ నాయకులు అరెల్లి రమేశ్, సుముఖం మల్లారెడ్డి, జంగ శ్రీనివాస్ రెడ్డి, కూకట్ల నవీన్, శ్రీనివాస్, తిరుపతి, తదితరులు ఉన్నారు.

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలోనే హక్కుల సాధన

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, ఫిబ్రవరి 6: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలోనే సింగరేణి కార్మికుల అనేక హక్కుల సాధించుకున్నామని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సంఘం కేంద్రం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజుల క్రితం జిల్లా కేంద్రానికి విచ్చేసిన టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఐఎన్టీయూసీ అధ్యక్షుడు జనక్‌ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థను ఎవరు అభివృద్ధి చేశారో.. ఎవరు కంపెనీ హక్కులను అనుభవిస్తున్నారో జీతం చిట్టి తీసుకునే సింగరేణి కార్మికులకే తెలుసని.. జీతం చిట్టిలేని రిటైర్డ్‌మెంట్ నాయకులకు ఏం తెలుసన్నారు. లాభాల వాటా 16 నుంచి 32 శాతానికి పెంచిన ఘనత తమదన్నారు. 2024-25 సంవత్సరానికి గానూ 18శాతం వాటా ఇప్పించిన ఘనత మీదన్నారు. డిస్మిస్ కార్మికులకు మళ్లీ ఉద్యోగాలు ఇప్పించామని, తండ్రీకొడుకుల ఉద్యోగాలను ఖతం చేసి కారుణ్య నియామకాల పేరుతో చాలా మంది కార్మికులను తీసుకున్నట్లు తెలిపారు. కేవలం ఏడాదిలోనే 3,200మందికి కంపెనీలో ఉద్యోగాలు ఇప్పించినట్లు గుర్తు చేశారు. గృహ నిర్మాణం కోసం ₹10లక్షల రుణం తీసుకున్న వారికి వడ్డీని ₹59,999 తిరిగి చెల్లించే విధంగా ఇప్పించింది తమ సంఘమని స్పష్టం చేశారు. అలాగే సింగరేణి మెడికల్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ దవాఖాన తీసుకువచ్చిన ఘనత తమదన్నారు. ఇక్కడ టీబీజీకేఎస్ ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ వడ్డెపల్లి శంకర్, నూనె కొమురయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు శిల్పూరి సతీశ్, దూట శేషగిరి, పల్లె సురేందర్, రవికిరణ్, సందీప్, మిర్యాల ఐలయ్య, తదితరులు ఉన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఓదెల, ఫిబ్రవరి 6: రానున్న వార్షిక పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని ఎంఈవో రమేశ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంలతో సమావేశమయ్యారు. నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం, ప్రత్యేక తరగతుల నిర్వహణపై చర్చించారు.

ప్రారంభ దశలోనే గుర్తించాలి

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 6: కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించాలని డిప్యూటీ పారా మెడికల్ అధికారి బీ దేవీసింగ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం కుష్టు వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవీసింగ్ మాట్లాడుతూ, శరీరంపై మొద్దుబారిన మచ్చలు ఏర్పడి స్పర్శ లేవపోవడం, రాగిరంగు వర్ణంతో ఉండి శరీరం పాలిపోవడం, మచ్చ లపై చెమటలు రాకపోవడం తదితర వాటిని కుష్టు వ్యాధిగా నిర్ధారించాలన్నారు. ఈ నెల13 వరకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ డాక్టర్ మహేందర్, పీహెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈవో శ్రీనివాస్ వినీత్, ఏఎన్ఎం సరోజన, ఆశ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

సోషల్ మీడియాను దుర్వినియోగం చేయవద్దు

మాట్లాడుతున్న జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ నిర్మల

ధర్మారం, ఫిబ్రవరి6: విద్యార్థులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేయకుండా సక్రమ దిశలో ఉపయోగించుకోవాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ ఐతగాని నిర్మల, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి సూచించారు. గురువారం నందిమేడారం బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సుకు వారు హాజరై మాట్లాడారు. విద్యార్థి దశనుండే మంచి అలవాట్లు చేసుకొని జీవితంలో ఉన్నత స్థానం ఎదగాలన్నారు. పిల్లల హక్కులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వెంటనే 1098నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. ఇక్కడ చిల్డ్రన్ టీం మెంబర్ కల్పన, బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యుగేంద్రలక్ష్మి ఉన్నారు.

ఎంపీటీసీల స్థానాల జాబితా వెల్లడి

కమాన్‌పూర్, ఫిబ్రవరి 6: మండలంలో గల ఎంపీటీసీ స్థానాల జాబితాను ప్రకటించి మండల పరిషత్ కార్యాలయం ముందు నోటీసు బోర్డులో అంటించారు. దీంతో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు శంఖారావం మోగనున్నదని జోరుగా ప్రచారం సాగుతున్నది. మండలంలో తొమ్మిది గ్రామ పంచాయతీలు ఉండ గా, ఏడు ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 2011 ప్రకారంగా జనాభా 25,005 ఉండగా.. ప్రస్తుతం ఈ సంఖ్య పెరిగింది. గుండారం ఎంపీటీసీ స్థానం పరిధిలో గుండారం, పేరపల్లి, గొల్లపల్లి జీపీలకు సంబంధించిన 26వార్డుల పరిధిలో 4,292మంది, జూలపల్లి ఎంపీటీసీ-1 పరిధిలో ఏడు వార్డులు ఉండగా 3,213 మంది జనాభా, జూలపల్లి-2లో ఏడు వార్డులు ఉండగా 3,090మంది, కమాన్‌పూర్-1లో ఎనిమిది వార్డులు ఉండగా 4,109 మంది, కమాన్‌పూర్-2లో ఆరు వార్డులు, సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ఎనిమిది వార్డులు కలుపుకొని 4,011మంది, పెంచికల్‌పేట్‌లో పది వార్డులు, నాగారంలో పది వార్డులు ఉండగా, 3,737మంది జనాభా ఉన్నారు. అలాగే రొంపికుంట పరిధిలో పది వార్డులు ఉండగా, 2,553మంది జనాభా కలిగి ఉన్నట్లు అధికారులు నోటీసు బోర్డులో పేర్కొన్న జాబితాలో వెల్లడించారు. అధికారులు ఎన్నికల జాబితా ప్రక్రియను వెల్లడిస్తున్న నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నట్లు వెల్లడి అవుతున్నది.

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదు

ముత్తారం, ఫిబ్రవరి 6: నర్సరీల్లో మొక్కలు పెంచే విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని డీపీవో వీరబుచ్చయ్య పేర్కొన్నారు. లక్కారం గ్రామ పంచాయతీలోని నర్సరీ, కంపోస్ట్ తయారీ కేంద్రం, జీపీ కార్యాలయం, క్రేమిటోరియం, జడ్పీ పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. నర్సరీలో మొక్కల సంఖ్య, వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని సందర్శించి, తయారైన ఎరువును విక్రయించి గ్రామ పంచాయతీకి నిధులు సమకూర్చుకోవాలన్నారు. అదేవిధంగా జీపీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఇక్కడ జీపీ అధికారి గోవర్ధన్, జీపీ కార్యదర్శి దిలీప్ ఉన్నారు.

కంపోస్టు ఎరువు తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో వీరబుచ్చయ్య

వైద్యశిబిరానికి హాజరైన ప్రజలు

గుండె వైద్య శిబిరానికి స్పందన

కోల్‌సిటీ, ఫిబ్రవరి 6: గోదావరిఖని గాంధీనగర్‌లోని మనోచైతన్య కేంద్రం వద్ద గురువారం కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆ డివిజన్ పరిధిలోని సింగరేణి కార్మిక, కార్మికేతర కుటుంబాలు దాదాపు 130మంది వరకు హాజరు కాగా, వైద్యుడు నాగరాజు అవసరమైన వారికి బీపీ, షుగర్, 2డీ ఏకో పరీక్షలు చేశారు. ప్రతిఒక్కరూ ఆరు నెలలకోసారి గుండె పరీక్షలు చేయించుకోవాలని దవాఖాన హెడ్ గుర్రం కిరణ్ సూచించారు. తమ దవాఖానలో 24గంటలు సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీశ్, యూనస్, తదితరులు ఉన్నారు.

వెంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మధూకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దపల్లి, ఫిబ్రవరి6: పట్టణంలో ఎస్‌వీటీ బ్రిక్స్ ఇండస్ట్రీస్ యజమాని బబ్బురి శ్యామ్ తల్లి వెంగమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వెంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానూభూతి తెలిపారు.

పేదింటి యువతి పెండ్లికి చేయూత

జూలపల్లిలో నగదు అందజేస్తున్న రఘువీర్‌సింగ్

జూలపల్లి, ఫిబ్రవరి6: మండల కేంద్రానికి చెందిన ఉప్పుల కొమురయ్య కూతురు సాహిత్య వివాహం ఈ నెల 8న జరుగనుండగా.. 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ గురువారం ₹10వేలు అందజేశారు. ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్‌కు యువతి కుటుంబ సభ్యులు, పద్మశాలీ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నేతలు పొలవేని సతీశ్, గంగిపెల్లి శ్రీనివాస్, మల్లెత్తుల కనకయ్య, కొమ్ము ఐలయ్య, ఉప్పుల తిరుపతి, రమేశ్, కోడూరి రాజేశ్వర్, సత్యం, భూమయ్య, రాజేశం, కోడూరి అంజయ్య, కొమురయ్య ఉన్నారు.

అట్రాసిటీ కేసు విచారణ

ముత్తారం, ఫిబ్రవరి 6: బాధితుల ఫిర్యాదు మేరకు గురువారం ఓడేడ్ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసును గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ విచారణ చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 4న గ్రామానికి చెందిన దాసరి అఖిల్‌సాయి ఇదే గ్రామానికి చెందిన దాసరి పురుషోత్తంతో గొడవ పడుతుండగా, అక్కడే ఉన్న భీముని నగేశ్ ఇద్దరిని సముదాయించాడు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న అఖిల్‌సాయి మరుసటిరోజు నగేశ్‌కు ఫోన్ చేసి ఇష్టారీతిన తిట్టాడు. దీంతో నగేశ్ తనను ఎందుకు తిడుతున్నావంటూ అఖిల్‌సాయి ఇంటికెళ్లాడు. దీంతో ఆవేశానికి గురైన అఖిల్‌సాయి కల్లుగీసే కత్తితో నగేశ్‌పై దాడి చేయగా